# మహాసభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- హైదరాబాద్ ప్రకృతి చికిత్సాలయం ఆవరణలో మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు
- బేగంపేటలోని ఒక దారికి రోశయ్య మార్గ్‌గా నామకరణం వెంటనే చర్యలకై అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
- సీఎంని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు



సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎంఓ ఎస్‌డి శేషాద్రిని ఆదేశించారు. ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు మిగతా సంఘాల ఎన్నికలకు ఆదర్శంగా ఉండాలని, అందుకు అధికారికంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్త చర్యలను చట్ట రీత్యా తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలాగే తాను కల్వకుర్తి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్యవైశ్యుల ముద్దు బిడ్డ రోశయ్య విగ్రహాన్ని హైదరాబాదులోని ఆయన ఇంటికి సమీపంలో గల ప్రకృతి చికిత్సాఆలయంలో ఏర్పాటు మరియు ఆదారికి రోశయ్య మార్గముగా నామకరణం చేయడానికి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అపర తెలంగాణ గాంధీగా పేరున్న మరో ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, వెల్దండ గ్రామానికి చెందిన బిక్కు మాండ్ల ముత్యాలువిగ్రహావిష్కరణ సందర్భంగా రోశయ్య తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన విషయాన్ని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. సీఎం ను కలిసిన ఆర్యవైశ్య ప్రముఖుల్లో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్తా, ఉమ్మడి ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్తా,ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పలువురు నాయకులు మేడిశెట్టి సురేష్, నందారం ప్రశాంత్‌లు సీఎం రేవంత్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు.

## గంజాయి సాగు, నాటు సారా తయారీపై

# ఉక్కు పాదం మోపండి

◆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జిల్లాలో గంజాయి, నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లాఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘు నాథ్, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి ఎక్సైజ్ పోలీస్ అధికారులతో జిల్లాలో గంజాయి, నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి యువత అత్యుత్తమమైన సంపద అని తెలిపారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పేదలు నాటుసారా తాగి ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారన్నారు. యువకులు డ్రగ్స్, గంజాయిలాంటి మత్తుకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే నాటుసారాను రూపుమాపేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరిని ఉపేక్షించొద్దని, నాటు సారా తయారీపై ఉక్కు పాదం మోపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, నాటు సారా తయారీ జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన ప్రత్యేక బృందాలు నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాలపై దాడులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలను, తనిఖీల్లో నమోదు చేసిన కేసుల వివరాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్




విద్యార్థినిలతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

**గద్వాల, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురు వారం గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూ ల్, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలిం చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించా రు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, రుచి ఎలా ఉన్నదని విద్యార్థులతో మాట్లాడి వివరంగా తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం, వంట సామాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు, స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, రాగి, పప్పులు, షుగర్ ,బెల్లం, ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్న విధానాన్ని పరిశీలించారు. గురు వారం మెనూ ప్రకారం ఏమి తయారు చేశారో వంట సిబ్బందిని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సమతుల్యమైన భోజనం అందేలా చూసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలో ఎలాంటి లోపం లేకుండా పాఠశాల యాజమాన్యం వంట సిబ్బంది, ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు లేదా ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే వాటిని స్వీకరించవద్దని స్పష్టం చేశారు. ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ శోభ రాణి, తహశీల్దార్ సలీముద్దీన్, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు.. ఆహార భద్రతేదీ..?

(ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్)

- ◆ ఫీజులపై ఉన్న శ్రద్ధ..ఆరోగ్యంపై ఏదీ..
- ◆ 28 మంది విద్యార్థులకు అస్వస్థత
- ◆ గుట్టుగా యూనివర్సిటీలోనే చికిత్స
- ◆ యాజమాన్యంపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్
- ◆ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన



యూనివర్సిటీలోనే చికిత్స అందిస్తున్న యాజమాన్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఓ వైపు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జడ్చర్లలో పర్యటిస్తూ ఆహార నాణ్యత విషయంపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తుండగా మరో వైపు జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్‌లోనీ ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. లక్షల్లో ఫీజులు వసూలు చేయడం తప్పా కనీసం ఆహారం విషయంలో నాణ్యత పాటించకోవడంతో విద్యార్థులు దవాఖానపాలుకావడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే..పోలేపల్లి సెజ్‌లోనీ ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో కలుషిత, నాణ్యతలేని ఆహారం తీసుకోవడం వల్ల సుమారు 30మంది విద్యార్థులు అస్వస్థకు గురి కావడంతో ఒక్కసారిగి అంతా ఉలిక్కిపడ్డారు. అయితే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి మూడు రోజులు కావడంతో సమాచారం బయటకు రాకుండా చర్యలు తీసుకున్నారు. యూనివర్సిటీలోనే బెడ్లపై కింద మంచాలు వేసి సెలైన్లు పెట్టి చికిత్స అందిస్తూ వచ్చారు. విషయం బయటకు వస్తే తమ యూనివర్సిటీకి చెడ్డపేరు వస్తుందని గుట్టుగా చికిత్స అందించారు. తీరా విషయం గురువారం వెలుగులోకి రావడంతో జడ్చర్లవాసులతోపాటు ఉమ్మడి పాలమూరు ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కార్పొరేట్ స్థాయిలో లక్షల్లో ఫీజులు, వసూలు చేసే యూనివర్సిటీలోనే ఫుడ్ పాయిజన్ అవడం ఏంటని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**యాజమాన్యంపై ఎమ్మెల్యే సీరియస్..**

ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హుటా హుటీగా -మిగతా4లో..

# మీతోపాటు నేనూ ధర్నా చేస్తా..

- పరిహారం పెంచకుంటే సొంత పార్టీతోనే కొట్లాడుతా..
- పార్టీ, పదవికన్నా మీకు న్యాయం చేయడమే ముఖ్యం
- ఉదండాపూర్ గ్రామస్తులకు అనిరుధ్ రెడ్డి హామీ



గురువారం ఉదండాపూర్ గ్రామస్తులతో సమావేశమైన అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** నాకు పార్టీ కన్నా, నా ఎమ్మెల్యే పదవి కన్నా మీకు న్యాయం చేయడమే ముఖ్యం..మీకు న్యాయం జరగకపోతే మీతో పాటుగా నేను కూడా ధర్నాలో కూర్చుంటానన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఉదండాపూర్ ముంపు బాధిత రైతులకు స్పష్టం చేసారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే మొత్తాలనుఖచ్చితంగా పెంచేలా చూస్తానని, అవార్డు పాసైన ఆరు నెలల లోపుగా నిర్వాసితులందరికీ పరిహారం మొత్తాలు అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఉదండాపూర్ ముంపు గ్రామస్తులతో గురువారం సమావేశమైన అనిరుధ్ రెడ్డి నిర్వాసితులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తాను ఎమ్మెల్యేగా నెగ్గిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ఉదండాపూర్ గురించే మాట్లాడానని, ఎన్నికలకు ముందు కూడా ఉదండాపూర్ సమస్యలపై పాదయాత్ర చేసానని అనిరుధ్‌రెడ్డి గ్రామస్తులకు గుర్తు చేసారు. ముంపు బాధితులకు ఇచ్చే పరిహారం మొత్తాన్ని పెంచాలని గ్రామస్తులు ఎవరూ అడగకున్నా వారి పరిస్థితి గురించి తెలిసి తానే పరిహారాన్ని రూ.25లక్షలకు పెంచాలని కోరానని చెప్పారు. ఉదండాపూర్‌లో ఇదివరకే సర్వే జరిగిందని, ఇప్పుడు జరగబోయేది రీసర్వే అని, ఇది మూడు రోజుల్లో పూర్తవుతుందనితెలిపారు. ఉదండాపూర్ గ్రామస్తులు అడిగిన కారణంగానే ఈ రీసర్వే జరుగుతోందన్నారు. తాండాలలో సర్వే పూర్తయి వారికి అవార్డు కూడా పాసైయిందని, అందుకే వారికి సంబంధించిన పరిహారం మొత్తాలు వారి ఖాతాల్లోకి వచ్చాయని ఉదండాపూర్‌లో కూడా రీ సర్వే పూర్తయి, అవార్డు పాసైతే ఆరు నెలల్లోపు అందరికీ పరిహారం మొత్తాలు వారి ఖాతాల్లోకి వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులకు ఇచ్చే పరిహారం మొత్తాన్ని ఖచ్చితంగా పెంచేలా చూస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాలమూరు జిల్లాకు చెందిన వారు కావడంతో ఆయన కూడా దీనికి అనుకూలంగానే ఉన్నారని అనిరుధ్ అభిప్రాయపడ్డారు. -మిగతా4లో..

# ప్రైవేటుకు ధీటుగా వసతులు కల్పిస్తాం

- ◆ విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- ◆ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పుస్తకాలు పంపిణీ
- ◆ టంకర,కొత్తపేట జెడ్పీ పాఠశాలలకు డబుల్ డెస్క్ బెంచీలు అందజేత



డిజిటల్ పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం లోని ఇబ్రహీంబాద్, సల్లోనిపల్లి, హన్వాడ, టంకర మరియు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి, 3డి యానిమేషన్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న 30 రోజుల పాటు విద్యార్థుల పైన శ్రద్ధ చూపించి, ప్రతి పాఠ్యాంశాన్ని విద్యార్థులతోమళ్ళీ ఒకసారి చదివించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిం చేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఎస్డీఎఫ్ నిధుల ద్వారా టంకర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 20, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 30 డబుల్ డెస్క్ బెంచీలను అందజేశారు. వచ్చే విద్యాసంవత్సరం లోపు మరికొన్ని డబుల్ డెస్క్ బెంచీలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్ విద్య అభ్యసించుటకు మహబూబ్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని, ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సియంఓ బాలుయాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు విమహేందర్, సిజె బెనహర్, టంకర కృష్ణయ్య యాదవ్, వేముల కృష్ణయ్య, యాదవరెడ్డి, నవనీత, ప్రవీణ్ కుమార్, కావలి శ్రీనివాస్ , మండల తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ప్రజలకు అవసరమైన పనులు చేయడమే అభివృద్ధి:** అభివృద్ధి అంటే ప్రజలకు ఏమి పనులు కావాలో ఆ పనులు చేయడమే నిజమైన అభివృద్ధి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం పేర్కొన్నారు. హన్వాడ మండలంలోని ఏనెమీది తాండా లో 2.88 కోట్ల రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేవలం రెండు విద్యుత్ ఉప కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నూతనంగా ఆరు సబ్ స్టేషన్లు మంజూరు చేసుకున్నామని అందులో రెండు సబ్ స్టేషన్ లను హన్వాడ మండలానికి కేటాయించామని ఆయన చెప్పారు. శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారానికి 132 కెవి సబ్ స్టేషన్ గొండ్యాల గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 99 శాతం జీరో బిల్లులు గృహజ్యోతి పథకం ద్వారా హన్వాడ మండలంలో వస్తున్నాయన్నారు. అనంతరం గ్రామంలో -మిగతా4లో..

# నేర రహిత సమాజమే అంతిమ ధ్యేయం

- గంజాయి సరఫరా వినియోగంపై ఉక్కుపాదం
- ఇసుక అక్రమ రవాణపై ప్రత్యేక నిఘ
- సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం
- ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ రావుల గిరిధర్, పాల్గొన్న జిల్లా పోలీసులు

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీసుశాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులగురించి తెలుసుకొని క్షేత్రస్థాయిలో వారికి ఎదుర వుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కా రానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్‌ను మరింత సమర్ధ వంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధి తుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకో వటంలో, నేర పరిశోధనలో, సాంకేతిక ఆధారాలను సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబు దారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్ట పరిధిలోనే పనిచేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో -మిగతా4లో..

# రికార్డులన్ని పరిశీలించాకే లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పిస్తాం

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి



చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి20 ప్రభాతవర్త:** రాయినిపేట రాయ సముద్రం చెరువుకు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకయుక్త కు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రాయినిపేట, వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామాల రైతులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వనపర్తి తహశీల్దార్ రమేష్ రెడ్డి, కొత్తకోట తహశీల్దార్ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



పిన్నంచర్ల శివారులోని పౌల్ట్రీ ఫామ్‌లో చనిపోయిన కోళ్లు

# ఆత్మకూరులో బర్డ్ ఫ్లూ కలకలం

- 400 కోళ్లు మృతి
- కోళ్ల ఫామ్‌ను పరిశీలించిన పశు వైద్యాధికారి రమేష్

**ఆత్మకూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలను కలవర పెడుతున్న బర్డ్ ఫ్లూ వ్యాధి వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలానికి కూడా సోకింది. ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామ శివారులో గ్రామానికి చెందిన దామోదర్ ఏర్పాటు చేసుకుంటూ వంటి పౌల్ట్రీ ఫామ్‌లో గురువారం రోజు ఆకస్మికంగా 340 కోళ్లు అక్కడికక్కడే మృతి చెందడంతో నిర్ఘాంత పోయిన యజమాని దామోదర్ వెంటనే పసువు వైద్యాధికారికి సమాచారం అందించారు. సమాచారం ఇచ్చినప్పటికీ కోళ్లు చనిపోతూనే ఉండడం పట్ల యజమాని దామోదర్ లబోదిబోమంటూ మొత్తుకున్నారు. పశువు వైద్యాధికారి రమేష్ గ్రామ సమీపంలోని పౌల్ట్రీ ఫార్ములా సందర్శించే లోపు గానే మరో 60 కోళ్లు మృతి చెందడంతో కోళ్లఫామ్ పరిసర ప్రాంతాలను వైద్యాధికారి విశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిన్నంచర్ల గ్రామ శివారులో ఏర్పాటు చేసినటు వంటి కోళ్ల ఫామ్‌లో ఇంత వ్యాధితో ఇప్పటికే 400 కోళ్లు మరణించాయని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడమే కాకుండా హైదరాబాదులోని ల్యాబ్ కు పంపించినట్లుగా ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాధి కలకలం రేపుతున్న నేపథ్యంలో ప్రజలు చికెన్, గుడ్లు తినే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పెద్ద ఎత్తున కోళ్లు చనిపోతున్న విషయాన్ని తెలుసుకొని గ్రామస్తులు చూడటానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇదిలా ఉండగా వింత వ్యాధితో చనిపోతున్న కోళ్ల ఫారం యజమాని తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని విలేకరులతో వాపోవడం విశేషం.

## శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు పండ్ల పంపిణీ



శివస్వాములకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలినడకన శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్తున్న మాలాధారులకు నాగనులు ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, శ్రీశైలం వరకు కాలినడకన వెళ్లే భక్తులకు అరటి పండ్లు మోసంబీలు వంటి పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా మినరల్ వాటర్ బాటిల్స్ అందించారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తమ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిరుపేదలకు రేషన్ వంటివి పంపిణీ చేయడం దీంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా తమ సంఘం పాలు పంచుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని మహేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మహేష్, సభ్యులురాజు, శంకర్, నాగార్జున, చందు, రాజేందర్, శివకృష్ణ, శివ, దశరథం, సుదర్శన్, చందు, నరసింహ, సురేష్, బాలయ్య, బాలకృష్ణ, ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ కార్యాలయం పరిసరాలలో నాగుపాము హల్‌చల్

### -పామును పట్టుకుని అడివిలో వదిలిపెట్టిన స్నేక్ క్యాచర్ వంశీ



నాగపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ వంశీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా గగ్గలపల్లి సమీపంలోని ఆర్టీఏ ఆఫీస్ వద్ద గురువారం హల్‌చల్ చేసిన నాగుపామును స్నేక్ క్యాచర్ తెప్ప వంశీ పట్టుకొని అడవిలో వదిలిపెట్టారు. ఆర్టీఏ కార్యాలయంతో పాటుకార్యాలయం చుట్టూఉన్న దుకాణాలలో పాము అక్కడ ఇక్కడ తిరుగుతూ ఆ ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. దీంతో కొందరు వంశీకి ఫోన్ చేసి సమాచారం అందించారు. కార్యాలయంలో నుంచి మరో దుకాణంలోకి వెళ్లిన అరడుగుల నాగుపామును స్టిక్ సహాయంతో పట్టుకొని ఒక ప్లాస్టిక్ డబ్బాలోబంధించి జనసంచారంలేని పంట పొలాలలో వదిలిపెట్టారు. తెప్ప వంశీ ఎంతో సాహసంగాప్రజలంతా చూస్తుండగానే పాములుపట్టుకుని బంధించడాన్ని పలువురు అభినందించారు. ప్రకృతిలో భాగమైన పాములను చంపకుండా వదిలిపెట్టడానికి కూడా వారు హర్షించారు.

## 22న నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

**గద్వాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు ఈనెల 22 వ తేదీన ఉదయం 11.00 గం. లకు బిసి స్టడీ సర్కిల్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ యం.ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సం॥ రాల వయస్సు ఉండి విద్యార్హత ఎస్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఎలక్ట్రీషియన్ డిప్లమా, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండవలెనన్నారు. జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం హైదరాబాద్, కర్నూల్, గద్వాల్ జిల్లాల నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రథం ఫౌండేషన్ గద్వాల నందు (ఫోర్ వీలర్, హోటల్ మేనేజ్మెంట్, నర్సింగ్, డేటా ఎంట్రీ, షోరూం హోస్ట్)లతో పాటు నవభారత్ ఫర్టిలైజర్స్ (మార్కెటింగ్)లో అబ్బాయిలకు మాత్రమే, ఎల్‌టికంపెనీ (మైక్రో ఫైనాన్స్ మార్కెటింగ్), కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని ఆమె తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 9948570242, 6303430789 సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## న్యాయం చేయాలంటూ రాస్తారోకో



న్యాయం చేయాలంటూ సగర కులస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** బుధవారం తాడూరు మండలం గుంతకోడూరు గ్రామ సమీపంలోకారు-బైకు ఢీ కొనడంతో బైక్‌పై వెళ్తున్న సగర కులానికి చెందిన శ్రీనివాసులు (40), శేఖర్ (33) అక్కడికక్కడే మృతి చెందారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, జిల్లా అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సగర కులస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు రోడ్డుపై బైఠాయించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగరతో మాట్లాడి నిరసన కార్యక్రమాన్ని విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో చెందిన సగర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి



సిఐటియు సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్

**అమరచిత, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ కు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో సిఐటియు ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులకు పేదలకు న్యాయం జరిగే బడ్జెట్ కాదని వెంటనే బడ్జెట్ ను మరోసారి సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ సంస్థలకు మేలు జరిగే విధంగా బడ్జెట్ ఉందని ఆయన అన్నారు. దేశంలో విద్య వైద్యం ఉపాధి హామీ రంగాలకు విధులు కేటాయించకపోవడం వల్ల పూర్తిగా దేశం వెనుకబాటు గురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకపార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్‌ను మరోసారి పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుచ్చన్న ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు నాగేంద్రమ్మ ,మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ఐద్వా జిల్లా నాయకురాలు అనంతమ్మ ,ఆర్పీల సంఘం జిల్లా నాయకులు కాజా, బి తిరుపతి, తిరుమలేష్, చిన్న, రాజశేఖర్ ,మహేందర్ ,రంగన్న ,వెంకటేశ్వరమ్మ ,వజ్రమ్మ ,రసీదా బేగం, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పేలా లేవు

### ● మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి

**మక్తల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 14 నెలల కాంగ్రెస్ పాలనలో రైతన్నలకు కష్టాలు తప్పేలా లేవని, ఎరువుల కోసం మళ్లీ రోజుల తరబడి క్యూ లైన్లలో నిలబడే దుస్థితి నెలకొందని మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి విమర్శించారు. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు సకాలంలో దొరక్క రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మక్తల్ పిఎసిఎస్ కార్యాలయం వద్ద రైతులు గత మూడు రోజులుగా యూరియా కోసం క్యూలైన్లలో వేచి ఉన్నప్పటికీ ఒక్క బస్తా కూడా రైతులకు దొరకడం లేదన్నారు. ఈ విషయమై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# మత్తుకు బానిస కావొద్దు

◆ డీఎస్పీ రమణారెడ్డి

◆ డ్రగ్స్‌తో జీవితాలను నాశనం : డీఐ రబియా సుల్తానా

◆ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అటానమస్ కళాశాలలో అవగాహన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రమణారెడ్డి, డీఐ రబియా సుల్తానా

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఈమధ్య కాలంలో కొంతమంది యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని, ఒకసారి మత్తు పదార్థాలకు బానిస అయితే మానేయడం చాలా కష్టం అని ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని డీఎస్పీ రమణారెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్‌కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మహబూబ్నగర్ వారి సహకారంతో ఎన్ ఎస్ ఎస్, ఎన్సిసి, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యువతలో డ్రగ్స్ నివారణపై ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాటాల్లడుతూ తమ పిల్లలకు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయరాదని క్లబ్బులు, పబ్బులే డ్రగ్స్ కు ఆవాసాలని పిల్లల ప్రవర్తనను గమనించాలని సూచించారు. ఎక్సైజ్ సి.ఐ. వీరారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల అంధకారమవుతుందని రోజు రోజుకి యువత సమాజ అభివృద్ధి కోసం పయనించాల్సి ఉండగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని, ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల రహిత సమాజానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ రబియా సుల్తానా మాట్లాడుతూ బంగారు భవిష్యత్తు ఉన్న యువకులు డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. కొంతమంది సంపాదనే లక్ష్యంగా యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థినులతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించే పోస్టర్లను ప్రదర్శిస్తూ, కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి. శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్రం అధికారి. కోటా నాయక్, వైస్ ప్రిన్సిపాల్స్. పద్మ అనురాధ, అమీనాముంతాజ్ జహాన్, మాదక ద్రవ్య నిరోధక కమిటీ కోఆర్డినేటర్. మధుసూదన్‌శర్మ, కమిటీ సభ్యులు డాక్టర్. ఎం. ప్రవీణ్‌కుమార్ వెంకటరమణమూర్తి, శ్రీవాణి, శ్రీనివాసులు, మల్లేష్, మైక్రో బయాలజీ విభాగధిపతి. డాక్టర్. జె. శ్రీదేవి పాల్గొన్నారు.

## గవర్నమెంట్ కాలేజీలో అడ్మిషన్ పట్టు ఇంజనీరింగ్ కాలేజీలో సీటు కొట్టు

● ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ నిట్ పరీక్షలకు తీర్చిదిద్దడం జరుగుతుంది : కళాశాల అధ్యాపక బృందం



పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల అధ్యాపక బృందం

**పెబ్బేరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పెబ్బేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ బాగా పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తూ జిల్లా ఉన్నత బాలికల పాఠశాల పెబ్బేరును సందర్శించడం జరిగింది. ఆ పాఠశాల పదో తరగతి విద్యార్థులతో కళాశాలలో అన్ని రకాల క్లాస్ రూమ్స్ మంచి వసతులతో కూడుకొని ఉన్నవని ఆహ్లాదాకరమైన వాతావరణంలో విశాలమైనతరగతి గదులతో విద్యార్థులు మానసికంగా ఎదగడానికి ఆటలు ఆడుకోవడానికి విశాలమైన క్రీడా మైదానంతో, కళాశాలకు అల ఒకరణగా నిలిచిన పూల మొక్కలు చెట్ల మధ్యన కళాశాల నిర్మితమైందని అన్ని సబ్జెక్టుల లెక్చరర్స్ ఉన్నారని మీరు పదో తరగతి మార్చిలో జరగబోయే పరీక్షలో బాగా రాసి మంచి మార్కులు సాధించి మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పొందవలసిందిగా విద్యా ర్థులకు సూచించడం జరిగింది. మా కళాశాలలో చేరిన విద్యార్థులకు సబ్జెక్ట్ బోధనతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలియజేశారు. మా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు జేఈఈ మెయిన్స్ నిట్ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. మా ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో చేరడానికి ఏలాంటి ర్యాంకు వచ్చిన ఇంజనీరింగ్ కళాశాల కేటాయించిన 10 శాతం కోటాలో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశంపొందడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే జనవరి నెలలో మా కళాశాల నుండి క్రికెట్లో జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయిలో గెలుపొంది మొదటి ప్రైస్ తీసుకురావడం జరిగిందని నేషనల్ లెవెల్ లో శ్రీలంకలో త్వరలో క్రికెట్లో ఆడబోతున్నారని అందుకు ప్రిన్సిపాల్ అధ్యాపక ఇతర కళాశాల సిబ్బంది అందరం కూడా చాలా గర్వపడ్డామని ఆ విద్యార్థులనుఅభినందించడంజరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, కాలేజీ లెక్చరర్స్ సి కృష్ణయ్య, కృష్ణకుమారి, కే శిల్ప, ఎం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి



జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులతో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి

**ఊర్కొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు గురువారం మండల కేంద్రంలో క్రీడా దుస్తులను ఆయన సొంత నిధులతో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో బాగా రాణించి ఈ ప్రాంతానికి, మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. నేటి కాలంలో క్రీడలకు ఉన్న ప్రాధాన్యత మరి దేనికి లేదని, అందుకు నేటి యువతీ యువకులు, చిన్నారులు తమకు నచ్చిన క్రీడా రంగంలో బాగా రాణించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ జీవితాలను ఉన్న స్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకట్ రమణ, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, నాయకులు వహీద్, రవి, కంఠం రాములు, భాస్కర్, దార రాజు, దయాకర్, శ్రీశైలం, వ్యాయమ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న న్యాయవాది



డిసిసి అధ్యక్ష పదవి కోసం మాజీ జెడ్పిచైర్మన్ సరితకు దరఖాస్తును ఇస్తున్న న్యాయవాది షఫీ ఉల్లా

**గద్వాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జోగుళాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాకు అవకాశం కల్పించాలని ప్రముఖ న్యాయవాది, సినియర్ కాంగ్రెస్ నాయకులు కే. షఫీ ఉల్లా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు గురువారం దరఖాస్తు చేసినట్లు అయన తెలిపారు. నేను న్యాయవాది వృత్తిలో గత 24 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గత 15 సంవత్సరాల నుండి క్రియాశీలంగా కొనసాగుతున్నాను అన్నారు. గతంలో నేను 6 సంవత్సరాలుగా అడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్‌గా జిల్లా కోర్టు, గద్వాల నందు పనిచేశాను అన్నారు. ప్రస్తుతం జోగుళాంబ గద్వాల జిల్లాబార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నాను అన్నారు. నేను ఒక వ్యవసాయ కుటుంబం నుండి వచ్చినాను అన్నారు. మా తాత కొండాపురం అబ్దుల్ ఖాదర్ మాతండ్రి కొండాపురం అన్వరుల్లా కూడా ప్రముఖ న్యాయవాదులు అన్నారు. జిల్లా అంతట సుపరి చితులు వారి వారసునిగా నేను కూడా న్యాయవాది వృత్తిని ఎంచుకొని కొనసాగుతున్నాను అన్నారు. గత 2023 సంవత్సరము తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.సరిత తిరుపతయ్య నామినేషన్ ఫైల్ చేయడానికి నాకు పార్టీ తరపున అవకాశం కల్పించిందన్నారు. అందుకు నేను నా వంతు కృషి చేస్తూ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు నా శక్తివంచన లేకుండా కృషిచేశాను అన్నారు. ఆ తర్వాత 2024 సంవత్సరము నుండి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం కృషి చేశాను అన్నారు. గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా, పార్టీ ఎవ్వరిని అభ్యర్థిగా ప్రకటిస్తే వారి విజయం కొరకు అహర్నిశలు శ్రమించాను అన్నారు. ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానాన్ని భర్తీ చేయుటకు పార్టీ ఒక అభ్యర్థిని అన్వేశిస్తున్నారు. అట్టి తరుణంలో నాకు ముస్లిం మైనార్టీ కోటలో అవకాశం కల్పించి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడుటకు నాకు అవకాశం కల్పించాలని పీసీసీ అధ్యక్షుడుని కోరారు. కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూక నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్యకు కూడా ఆయన దరఖాస్తు పత్రం అందజేశారు.

## కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులు



కొరటికల్ నుంచి శాండ్ క్వారీ వరకు కొనసాగుతున్న బీటి రోడ్డు పనులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండలంలోని కొరటికల్ గ్రామం నుంచి కంసాలి పల్లి శ్యాండ్ క్వారీ రోడ్డు వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న బీటీ రోడ్డు పనులు దాదాపుగా పూర్తి కానునట్లు పంచాయతీ రాజు ఏఈ మహేష్ తెలిపారు. పంచాయతీరాజ్ నిధుల కింద మూడు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు పనుల కోసం నిధులు మంజూరయ్యాయని, అట్టినిధులతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీటీ రోడ్డు ప్రారంభం రోజు కొరటికల్ గ్రామస్తులకు కొంత ఆందోళన ఏర్పడినప్పటికీ వారికి పలు సూచనలు అందిస్తూ నాణ్యత లోపించకుండా పనులు కొనసాగిస్తున్నట్లు ఏఈ తెలిపారు. గతంలో సదర్ కాంట్రాక్టర్ చేపట్టిన పనుల పట్ల ప్రజలకు నమ్మకం లేకపోవడంతో తమ గ్రామంలో ఆలా బీటీ రోడ్డు పనులు చేపడితే నెల రోజుల్లోపే ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాలను పెంచే విధంగా కృషి చేస్తున్నట్లు ఏఈ సందర్భంగా వివరించారు. ఏది ఏమైనాప్పటికీ కొరటికల్ నుంచి శాండ్ క్వారీ వరకు చేపడుతున్న బీటి రోడ్డు పనులు నాణ్యత దెబ్బతినకుండా ఆదేశాలందిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు కొరటికల్ గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత కంటి అద్దాల పంపిణీ

**కృష్ణ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** క్రిష్ణ మండలం, కున్సి గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 50 మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్‌లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. గురువారం ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి మరిన్ని చేయాలనివాటికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, ఎ.రవికుమార్, అంజప్ప, నూరుద్దీన్, బోయ నరసింహ, సురేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## తన ఉగ్రవాద రూపాన్ని బయటపెట్టిన కాంగ్రెస్

### బీఎస్పీ నారాయణ పేట జిల్లా ఇంఛార్జ్ వెంకటేష్ ముదిరాజ్



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

**ధన్వాడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** దేశంలోని కాంగ్రెస్ పార్టీ తన ఉగ్రవాద రూపాన్ని మరోసారి బయటపెట్టిందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా ఇంచార్జీ వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ధన్వాడ మండల కేంద్రంలోనిఅంబేద్కర్ విగ్రహం దగ్గర గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత ఉత్తరప్రదేశ్ మాజీ ఎంపీ ఉధిత్ రాజ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. దేశ బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన మాయావతిని బహిరంగంగా హత మార్చాలంటూ కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ఉగ్రవాద రూపానికి నిదర్శనమన్నారు. రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో బహిరంగంగా మాయావతి తల తీసేయాలని మాట్లాడటం, యావత్ భారతదేశంలోని 85 శాతం ఉన్న బహుజనులను, బహుజన మహిళలను అవమానించడమేనని, ఈ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని బహుజన సమాజం కోసం త్యాగం చేసిన మహా నాయకురాలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం సామాజిక న్యాయంపై చిత్తశుద్ధి ఉన్న ఉదిత్ రాజ్‌ను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలని, అలాగే ఉదిత్‌రాజ్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు, మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మైనార్టీ కన్వీనర్‌మహిముద్, బీఎస్పీనాయకులు కురుమూర్తి పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్న మండల కాంగ్రెస్ పార్టీ నేతలు

**కోయిలకొండ, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** కోయిలకొండ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని సీఎం రేవంత్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నేతలు నేడు నారాయణపేటకు విచ్చేస్తున్న రేవంత్ రెడ్డిని కలిసి మండల అభివృద్ధిపై వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కోయిల్ సాగర్ బ్యాక్ వాటర్ ద్వారా ప్రతి చెరువును ఎత్తిపోతల పథకం ద్వారా నింపేందుకు నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వనున్న వినతి పత్రంలో వారుపేర్కొన్నారు. మండలంలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మండలంలో ఒక భారీ పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. మండల కేంద్రంలో ఉన్న సివిల్ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్‌లో కలుపుతూ 50 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాల భవనం మంజూరు చేయాలని, తదితర మండల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మండల నేతలు నేడు సీఎం రేవంత్‌రెడ్డిని కలసివినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న కాంగ్రెస్ నేతలు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో గురువారం బైని చిన్న నరసమ్మ మరణించడంతో స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాలనుసారం చిన్న నరసమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోట్ల తిరుపతిరెడ్డిలు తెలిపారు. భవిష్యత్తులో బైని చిన్న నరసమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్ల పై చర్యలు తీసుకుంటాం..

### ● ఎంవీఐ అధికారి వాసుదేవారావు



ట్రాక్టర్లను పట్టుకుని తనిఖీ చేస్తున్న ఎంవిఐ అధికారి వాసుదేవారావు

**పెబ్బేరు, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలో ట్రాఫిక్ రూల్స్ పాటించని 3 ఇసుక ట్రాక్టర్లను పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు గురువారం పట్టుకున్నారు. 2 ట్రాక్టర్లను సీజ్ చేశారు. 3 కేసులు నమోదుచేశారు. చాలా మంది ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదని గురువారం వైశాఖాపూర్, రామాపూర్ ఇసుక రీచ్‌లవద్ద ఆయన వెహికిల్ చెకింగ్ చేశారు. అందులో 3 ట్రాక్టర్లను ఆపగా అందులో ఇద్దరికి డ్రైవింగ్ లైసెన్సు లేదు, సరైన పత్రాలు చూపించకుండా ఇసుకను తరలిస్తుండటంతో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. మరో ట్రాక్టరుకు సైతం ఎంవీ ఆక్ట్ ప్రకారం సరైన పత్రాలు చూపించకపోవడంతో ఆ ట్రాక్టరు డ్రైవరుపై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూతప్పనిసరిగా ట్రాఫిక్‌నియమాలు పాటించాలని, లేదంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంవీఐ వాసుదేవరావు వాహనదారులను హెచ్చరించారు.

## నేటి నుంచి వెల్టూర్‌లో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూరు గ్రామంలో నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గుద్దటి నరసయ్య, బాల్ చంద్రయ్య, దుర్గయ్య, నిరంజన్, లక్ష్మయ్య, బాల్‌రాజు, లింగమయ్య, శ్రీను, మల్లేష్‌లు తెలిపారు. నేటి నుంచి జరిగే బ్రహ్మోత్సవాలలో కార్యక్రమంలో భాగంగా 24 న అమ్మవారి కళ్యాణం ఉంటుందని, ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారని వారు పేర్కొన్నారు. గ్రామంలో జరిగే ఉత్సవాలు ఈనెల 27 న ముగుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## పద్మశాలి ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్యకు ఘన నివాళి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మన దేశ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న పద్మశాలి ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య 15 వ వర్ధంతి వేడుకలు గురువారం అచ్చంపేట పట్టణంలో ఘనంగా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలి ఇచ్చిన సిరిపురం యాదయ్యను మరువలేమని,బలిదానంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాద యాత్ర చేస్తున్న శివ స్వాములకు శ్రీభక్త మార్కండేయ శివాలయ ప్రాంగణంలో పలధానం, తాగు నీరు ఏర్పాటు చేశారు. అదేవిధంగా భవాని హాస్పిటల్‌లో డా. ప్రశాంత్ పాల్గొని శివ స్వాములకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసు పత్రి శకుంతల, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, అచ్చంపేట పట్టణం మున్సిపల్ మొదటి వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్, గంజి రమేష్, వనం గీత, జంగమ్మ, కళ్యాణి, నిర్మల, రాజేశ్వరి, పద్మ, బాలమణి, శ్రీదేవి, శ్రావణిలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకోవద్దు : మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి

**మద్దూర్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామనికి చెందిన ఎల్లప్ప గొడవకు నాకు ఎలాంటి సంబంధం లేదని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి గురువారం కొత్తపల్లిలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ డబ్బులు తనకు ఇవ్వాలని ఆ పాఠశాల చైర్మన్ వెంకటమ్మతో, ఎలప్ప గొడవ పెట్టుకోవడం జరిగిందని దీనిలో భాగంగా ఆ గ్రామానికి మాజీ సర్పంచ్ గా నేను ఉండటం వల్ల లేనిపోని కారణాలతో నాపై నిందలు వేయడం జరిగిందని అన్నారు. కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూమాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎల్లప్ప విషయంలో రాజకీయ అలజడి రేకేతీస్తున్నారని విమర్శించారు.మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిములు మాట్లాడుతూ పాఠశాల స్కావెంజర్ జీతం డబ్బులను ఎల్లప్ప అడగడం సరికాదని ఇదే తరుణంలో డబ్బుల విషయంలో చిన్న చిన్న అలజడులు ఇరువురి మధ్య జరిగాయని దీని కారణంగా రాజకీయ పార్టీలు కులాల పేరుతో రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. మాజీ జెడ్పిటిసి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి గెలిచిన అనంతరం సీఎంఅయ్యారు. కాబట్టి ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుం దని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఓర్వలేక రకరకాల రాజకీయ ఎత్తుగడలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియర్ నాయకులు వెంకటేష్, చెన్నప్ప,శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**బిజినేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** సమాజంలో యువత పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న అన్నారు. నంది వడ్డేమాన్ గ్రామంలో కులవిక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అంతటి కాశన్న మాట్లాడుతూ వివిధ గ్రామాలలో అంటారనితనం కొనసాగుతుందని దానిని నిర్మూలించేందుకు యువత ముందు ఉండాలని అన్నారు. కెవిపిఎస్ సంఘం, కుల వివక్ష అంటరానితనం కుల నిర్మూలన కోసం పోరాడుతుందని తెలిపారు. పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలనుఆదర్శంగా ముందుకుతీసుకెళ్లాలని కేవీపీఎస్ క్యాలెండర్ ముద్రించబడుతుం దన్నారు. మహనీయుల చిత్రపటాలు వారి విలువైన నినాదాలతో నేటి తరం స్ఫూర్తి పొందే విదంగా క్యాలెండర్ ముద్రించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సూర్య పాకహనుమంతు, జక్కి వీరస్వామి, డొక్కా శీను, కసరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధికి వయసుతో సంబంధం లేదు

**పాన్‌గల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఈ నెల మూడవ తేదీ నుండి చేపట్టిన మధుమేహ పరీక్షల కార్యక్రమాన్ని మండలంలోని ఆయా సబ్ సెంటర్ల పరిధిలోని గ్రామాలలో మధుమేహ పరీక్షల కార్యక్రమం కొనసాగుతుంది. గురువారంమండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఉచిత మధుమేహ (షుగర్) పరీక్షల నిర్వహణ కార్యక్రమం చేపట్టి ప్రతి ఒక్కరికి మధుమేహ (షుగర్) పరీక్షలను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో 105 మధుమేహ (షుగర్) పరీక్షలు చేసి అనుమానితుల నుండి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని పరీక్షలు నిర్వహించడం జరిగిందనీ కమ్యూనిటీ హెల్త్ అధికారి రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహ వ్యాధికి వయసుతోఎలాంటి సంబంధం ఉండదని ముఖ్యంగా 30 సంవత్సరాలు దాటినవారు తప్పనిసరిగా మధుమేహ పరీక్షలు చేయించుకోవాలన్నారు. పది (10) సబ్ సెంటర్ల బీదధనిక,తేడ లేకుండ ప్రతిఒక్కరికి మధుమేహ (షుగర్)పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు.గ్రామాలలోని ప్రజాప్రతినిధులు ఉద్యోగులు, ప్రజలు ప్రతి ఒక్కరూ మధు మేహ పరీక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్, మహిళ ఆరోగ్య కార్యకర్తల (ఎన్ఎం)నరసమ్మ ,ఆశ కార్యకర్తలు సావిత్రి, లక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

**మద్దూర్ ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** మద్దూర్ పట్టణ కేంద్రంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా సాంస్కృతిక, పోటీలలో భగవద్గీత పద్యాల కంఠస్థ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఛత్రపతి శివాజీ యూత్ తరఫున బహుమతులు అందజేయడం జరిగింది. నాటకంలో 1వ బహుమతి శ్రీ శారదహై స్కూల్, సంస్కృతిక నృత్యాలలో మొదటి బహుమతి చాణక్య స్కూల్, 2వ బహుమతి న్యూ రెయిన్‌బో స్కూల్, 3 వ బహుమతి విశ్వభారతి పాఠశాలలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. మద్దూరు మండల జర్నలిస్ట్ యూనియన్ తరపున చత్రపతి శివాజీ యూత్‌కు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిలు,విజయ్, సీనియర్ జర్నలిస్ట్ విజయ్ చారి కమ్మరి రఘు, భరత్,హరీష్ కాశీనాథ్, గోవిందు ,లాలప్ప, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** బుడగ జంగాల సంఘం అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ దళిత ప్రజా నాయకులు ఆయా సంఘాలఆధ్వర్యంలో ధర్నా కార్యమాన్ని నిర్వహించారు. ఈ నెల 11 తారీఖునకర్ణాటక రాష్ట్రం,యాదగిరి జిల్లా,గురుమిటికల్ ప్రాంతానికి చెందిన సాయమ్మ, శ్యామమ్మ అనే బుడగ జంగాల దళిత బాలికలపై సామూహిక అత్యాచారం చేసి,చంపి చెరువులో పడివేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యాదగిరి జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నుండి యాదగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం వారు నిర్వహించారు. పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ పృథ్వీశంకర్‌కి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు నాయకులు మాట్లాడుతూ ఈ దారుణ సామూహిక అత్యాచార ఘటన జరిగి 10 రోజులు కావస్తున్న కూడా ఇంకా నిందితులను అరెస్టు చేయకపోవడం అనేది అణగారిన వర్గాల ప్రజల పట్ల ఉన్న పోలీసుల, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని... లేనిపక్షంలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రభుత్వాన్ని, పోలీసులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్,పుడమి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్ఓసి కాపీ అందజేత

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన తారిఖ్ అహ్మద్ అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలయ్యాడు. చికిత్స కోసం అతని కుటుంబీకులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వజీర్ బాబు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ కింద ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం రూ.4.50 వేల ఎల్ఓసిని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు.

## రైతు బ్యాంక్ ఖాతాలో వరి పంట బోనస్ జమ చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్‌రెడ్డి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామ సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్ రెడ్డి గురువారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరి పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించడం జరిగింది. క్వింటాల్ కు 500 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ప్రారంభంలో మాత్రమే 10 శాతం రైతులకు మాత్రమే వరి బోనస్ డబ్బులు ఇవ్వడం 90 శాతం రైతులకు ఇప్పటికీ వరి బోనస్ డబ్బులు రాక ఆందోళన గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రతి రైతుకు, వరి బోనస్ డబ్బులు రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ కూడా 45 శాతం రైతులకు ఇప్పటికీ రుణమాఫీ కాక ఆందోళనలకు గురవుతున్నారని రైతు భరోసా మూడు ఎకరాలకు వరకు వేశామని చెపుతున్నారు. కానీ ఇప్పటికీ 30 పైగా రైతులకు మూడెకరాల్లో ఉన్న రైతులకు కూడా అందలేదన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో వెంటనే మాట్లాడి జూరాల ప్రాజెక్టుకు తాగు, సాగునీరు విడుదల చేయించుకుని చిన్నంబాయి చివరి ఆయకట్టు రైతులు వరకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, సిపిఎం మండల నాయకులు వి.కృష్ణయ్య, బాలగౌడ్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించాలి

### ◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** జాబ్‌కార్డులు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం గట్టు మండలంలోని మండల మహిళా సమాఖ్య భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. జాబ్‌కార్డు సృష్టి, డేటా ఎంట్రీ వివరాలను, రిజిస్టర్‌లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించి, ఉపాధి హామీ పనుల అమలుపై స్పష్టమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణ వర్గాల అభివృద్ధికి, వారికి అవసరమైన జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణ, సాధికారత కల్పించడానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని చేస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులు పూర్తవుతున్న నేపథ్యంలో, ఉపాధి హామీ



రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

పనుల ద్వారా మరిన్ని గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీలో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఉండేలా చర్యలు తీసుకుని, వారు పని కోసం డిమాండ్ చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పనులు పారదర్శకంగా సాగేందుకు ప్రతి పనికి సంబంధించి మెజర్‌మెంట్ బుక్ పూర్తిగా స్పష్టంగా ఉండాలని, పనుల కొలతలు, వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. అన్ని రిజిస్టర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పనులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో క్రింద చేపడుతున్న పనుల వివరాలను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు, ఏపీఓలు, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండి పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీఓ చెన్నయ్య, ఏపీఓ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**గద్వాల,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్ పై గద్వాల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాల వారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడుతున్న యాక్షన్ ప్లాన్, తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో జిల్లా 32వ స్థానంలో నిలిచిందని, ఈ సారి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.గట్టు, కేటీదొడ్డి మండలాలు వెనుకబాటుదనపు భావనను తొలగించి, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని,అక్షరాస్యత శాతం పెంచేందుకు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని అన్నారు. పరీక్షలకు ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నందున,విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోజు వారి ప్రగతిని సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను





ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్, పాల్గొన్న ఉపాధ్యాయులు

గుర్తించి 10/10 జిపిఎ లక్ష్యంగా శిక్షణ ఇచ్చి, వారిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని, ఉత్తమ ప్రతిభ చూపిన వారికి తెలంగాణ అవతరణ దినోత్సవం లేదా స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్‌డే సందర్భంగా జిల్లా యంత్రాంగం బహుమతులు అందజేస్తుందని తెలిపారు. విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు పాఠశాలలకు సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యత, విద్య యొక్క విలువను వారికి వివరించాలని ఆదేశించారు. ఈ చివరి నెలలో ఎవరూ గైర్హాజరు కాకూడదని, చదువు మధ్యలో నిలిపివేయకూడదని తెలిపారు. గైర్హాజరయ్యే లేదా చదువు మానేసిన విద్యార్థుల జాబితాను అందజేయాలని సూచించారు. డి.సి.పి.ఓ.తో ఫీల్డ్ విజిట్ నిర్వహించి, ప్రతి విద్యార్థి తరగతులలో హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధ్యాయుల కొరతను డిఎస్సీ, విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగిందన్నారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత, భోజనాల నిర్వహణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్ వర్క్‌ను పరిశీలించి, వాటిని ప్రశంసిస్తూ విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు డి.ఈ.ఓ అబ్దుల్ గని, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య, షకీలా భాను, సంగీత లక్ష్మి, వెంకటేశ్వర్లు, ప్రియాంక, అక్బర్ భాషా,ఎంపీడీఓ చెన్నయ్య, అన్ని మండలాల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా నేరం

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరీ శిక్షింపదగిన నేరం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. గురువారం ఆమె తన ఛాంబర్ లో మానవ అక్రమ రవాణా,వెట్టి చాకిరిపై ఎన్ఏఎస్‌సీ వారు ముద్రించిన పోస్టర్‌ను విడుదల చేశారు. 1976 లో రూపొందించిన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం ప్రకారం వెట్టి చాకిరీ నిషేధం అని తెలిపారు. పురుషులు,మహిళలు, పిల్లలు వ ానవ అక్రమ రవాణా చేస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 143(2 నుండి 6),అనైతిక ట్రాఫిక్ నివారణ చట్టం సెక్షన్ 3,4,5,6,7,9 ప్రకారం శిక్షార్హం అని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఈ చట్టాలపై అవగాహన కలిగించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అర్బన్ మండల డి.టి.కేసిరెడ్డి దేవేందర్,స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ శ్రీ దాసరి రాములు పాల్గొన్నారు

## ఢిల్లీ సీఎంగా నాల్గవ మహిళ రేఖ గుప్తా

### - హర్షం వ్యక్తం చేసిన బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితీరెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:** ఢిల్లీ పీఠంపై మహిళా శక్తి రేఖ గుప్తాని ముఖ్యమంత్రిగా నియ మించినందుకుగాను మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితీరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారి శక్తికి శ్రీమతి రేఖాగుప్త గారికి అభినందనలు తెలిపారు. ఆమె క్రమశిక్షణ, ముక్కుసూటిగా ఉంటారని, అకుంఠిత దీక్ష, ఆకింతభావముతో ఏ బాధ్యతఇచ్చినా నిబద్ధతతో పని చేసే తత్వంఅని కొనియాడారు. మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికై ఈరోజు ఢిల్లీ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం ఆమె అసామాన్య ప్రతిభకు నిదర్శనమన్నారు. బిజెపిలో సీనియర్ జూనియర్ పేచీలుండవు, వారసత్వపు హక్కులు ప్రధాన్యతలుండవని, ఎవరు పనిచేస్తున్నారు! ఎవరుపనిచేస్తారు! అని చూస్తారనడానికి ఇదే ఒక నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే నెం.1 రాజకీయపార్టి భారతీయ జనతా పార్టీ అని, ఆమె ఎంపిక వారసత్వం కాదు, జవసత్వం అని చెప్పారు. 50ఏళ్ల వయస్సున్న ఆమె తొలిసారి ఎమ్మెల్యే షాలిమార్ బాగ్ నుంచి ఎన్నికై,నేడు ఢిల్లీ నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మహిళా జాతికే గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** విద్యార్థులు సమాజాన్ని సరియైన మార్గంలో ముందుకు తీసుకువెళ్లడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శ్రీరంగాపురం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులను చక్కగా బోధించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంసందర్భంగా ప్రధానోపాధ్యాయుడిగా రజిత, ఎంఈఓగా తేజస్విని, దీపిక కలెక్టర్‌గా కౌసర్ 22 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలను పోషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శివస్వాములకు నీటిబాటిళ్ల పంపిణీ

**భూత్పూర్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** శ్రీశైలానికి పాదయాత్ర నిర్వహిస్తున్న శివస్వాముల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశామ మేరకు కప్పెట గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూము వెంకటేశ్వర్‌రెడ్డి(టీవీరెడ్డి) గురువారం కొత్తమొల్తరలో ఫిల్టర్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.గడచిన పక్షంరోజులుగా శ్రీశైలానికి పాదచారుల తాకిడి,శివస్వాముల పాదయాత్రలు కొనసాగుతునే ఉన్నాయి.



శివస్వాములకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు టీవీరెడ్డి

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష

### రెండు పడకల గృహాల్లో అసలైన లబ్ధిదారులు నివాసం లేని వాటిని గుర్తించి నోటీసులు జారీ చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఇప్పటి వరకు పట్టాలు ఇచ్చిన రెండు పడకల గృహాల్లో అసలైన లబ్ధిదారులు నివాసం లేనివి గుర్తించి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు, గృహ నిర్మాణ శాఖ పి.డి, సంబంధిత తహశీల్దార్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై సమీక్ష నిర్వహించారు.ఇటీవల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించగా వాటిలో ఎవరైతే పట్టాలు పొందారో అట్టి లబ్ధిదారులు నివాసం ఉండటం లేదనే విషయం గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో 1488 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి 543 మందికి నిరుపేద కుటుంబాలుగా గుర్తించి లక్కీ డీప్ ద్వారా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. మరికొన్ని రోడ్డు విస్తీర్ణంలో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇచ్చిన ఇళ్లలో అసలు పట్టాదారులు నివాసం ఉండకుండా అద్దెకు ఇవ్వడం మరికొన్ని ఖాళీగా పడి ఉన్నట్లు తెలిసిందన్నారు. నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అద్దెకు గాని, లీజ్ కు లేదా అమ్ముకోడానికి వీలు లేదని, అందువల్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల జాబితా, ఇటీవల కుటుంబ సర్వే లో ఉన్న ఇంటి నెంబర్ల జాబితాను పరిశీలించి సంబంధిత తహశీల్దార్లు తమ



తహసీల్దార్లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వెంట ఇంజనీరింగ్, పోలీస్ సిబ్బందిని వెంట తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించాలని ఆదేశించారు. ఖాళీ ఉన్న వాటిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని అద్దెకు ఉన్న వారికి ఫారం2, అసలు పట్టాదారుకు ఫారం1 ద్వారా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలనిసూచించారు. అదేవిధంగా ఎక్కడైతే 90శాతానికి పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్నారో ఎలాంటి కాలనికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎంకావాలో నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. హౌజింగ్, తహశీల్దార్లుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి

### ■ సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శ బి.రాము

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** అన్ని అర్హతలున్న కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము అన్నారు. నారాయణపేట ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక 69జీవో అమలు పనులు ప్రారంభించడానికి స్వాగతిస్తున్నాం. అలాగే నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామం కోటకొండమండల కేంద్రానికి దూరంగా వుంటుంది.చుట్టు ప్రక్కల గల1520 గ్రామాలకు కేంద్ర బిందువుగా వుంటుంది. గ్రామంలో చాలా కాలం క్రితం నుండి హైస్కూల్ వుంది. ఎస్‌బిఐ బ్యాంకు,ప్రాథమిక వైద్యశాల(పి.హెచ్.సి.),ఆయుర్వేదిక్ వైద్యాలయం, పశువైద్యశాల, విద్యుత్ సబ్‌స్టేషన్, టెలిఫోన్ ఎక్చేంజ్, పోస్టాఫీస్, పాతసింగిల్ విండో (పి.ఎ.సి.ఎస్.) కేంద్రం, భారీ ఎత్తున జరిగే వారాంతపు సంత వ్యాపారానికి అన్ని రకాలఅనుకూలతలు కలిగిన రోడ్డు రవాణా వసతి కలిగి ఉంది అన్నారు. మండలంగా ఏర్పాటు అయితే ఆదర్శ మండలంగా ఉంటుందన్నారు. కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోటకొండ గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల 15,20 గ్రామ ప్రజలందరి ఆకాంక్ష అన్నారు.సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ చొరవతో కోటకొండ మండల సాధన సమితి అన్ని పార్టీల ప్రాతినిథ్యంతో ఏర్పాటై 2023 మే 10వ తేదీ నుండి అక్టోబర్ 11వ తేదీ వరకు 155 రోజులుగా కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయంముందు రిలే దీక్షలు కొనసాగించడం జరిగిందన్నారు. 2025 జనవరి 16, 17, 18, తేదీలలో నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులు ధర్నాలు నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ నాయకులు కుంబం శివకుమార్‌రెడ్డి ధర్నాకు విచ్చేసి ముఖ్యమంత్రి గారితో మండలం ప్రకటన చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింద




మాట్లాడుతున్న సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శ బి.రాము

న్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మండలంగా ఏర్పాటు చేయించే బాధ్యతవారి మీద ఉంటుందని చెప్పడం జరిగింది. స్వయానా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో కోటకొండ, గార్లపాడ్, కాన్‌కుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటుచేస్తామని వాగ్దానం చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీగా పదే పదే గుర్తు చేస్తూ వస్తున్నాం అన్నారు. వారు మండలం ఏర్పాటు అవుతుందని చెప్తూ వస్తున్నారే తప్ప మండలాల ఎక్కడ రావడం లేదన్నారు. 11 కొత్త మండలాలు 200 గ్రామ పంచాయతీలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లుగా వార్తలు వచ్చాయి. నారాయణపేట నియోజకవర్గంలోని ఈ మూడు గ్రామాలు కోటకొండ, గార్లపాడ్, కాన్‌కుర్తి పరిస్థితి ఏంటి? సుదీర్ఘంగా పోరాటం చేసింది. తప్పక మండలాలు అవ్వాలని ఉద్దేశంతోనే వాటిని ఈ11 మండలాల జాబితాలో చేర్చాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ కోరుతున్నదనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు జయ, డివిజన్ నాయకులు బి.నరసింహ హాజీ రాములు, నారాయణ, వెంకట్ రాము, మండలనాయకులు, సాయిలు, భీమేష్, రామాంజనేయులు, రాము, డి.నరసింహ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

**పాన్‌గల్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా మలుచుకొని చదివితే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి వారితో సంభాషించారు. త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రాబోయేటువంటి టెన్త్ క్లాస్ పరీక్షలు విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనవని, ఇక్కడ మంచి ఫలితం సాధించడం ద్వారా బావితరాల జీవితానికి చక్కటి పునాదులు వేసుకోవచ్చు అని అన్నారు. విద్యార్థులు తాము ఎక్కువ తక్కువ అనే తారతమ్య భేదాలు లేకుండా, కష్టపడి ప్రయత్నిస్తే ఎవరైనా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, అందుకు అనుకూలంగా ప్రణాళికను రూపొందించుకొని, దాన్ని ఆచరిస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చని



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

దాంతో పాటుగా కోరుకున్న కాలేజీలో కోరుకున్న సీటుని కూడా పొందవచ్చు అన్నారు. మానసిక నిపుణులు రచయిత యండమూరి వీరేంద్రనాథ్ రచించిన టాపు ర్యాంకు నూరు సూత్రాలుఅనే పుస్తకాలను విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ పుస్తకాన్ని చదివి అర్థం చేసుకొని ఆచరిస్తే ఖచ్చితంగా మంచి ర్యాంకు సాధించే అవకాశాలు చాలా ఉన్నాయన్నారు. పాఠశాల ఇన్చార్జ్ సి.కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, పావని, శ్రీలత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** పదవ తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులమెస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. స్టాక్ దించుకున్నపుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రికి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ముందు సూపర్‌వైజర్లు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహారము, వసతి ఎలా ఉన్నాయని ప్రశ్నించగా బాగానే ఉన్నాయని విద్యార్థులు బదులిచ్చారు. పదో తరగతి బోర్డు పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, తహశీల్దార్ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారుల బృందం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు నారాయణపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసేందుకు వస్తున్న సందర్భంగా గురువారం రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ క్రిస్టినా, ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ హరీష్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింగారం చౌరస్తాలోని హెలిప్యాడ్ స్థలాన్ని, సమీపంలోనే గల నూతన పెట్రోల్ బంక్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని అధికారుల బృందం పరిశీలించారు. అనంతరం మండలంలోని అప్పక్‌పల్లి వద్ద సీఎం భూమి పూజ చేసే ఇందిరమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించి ఆ తర్వాత మెడికల్ కళాశాలకు చేరుకొని అక్కడ సీఎం చేతుల మీదుగా జరిగే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల వివరాలను తెలుసుకున్న అధికారులు వాటికి సంబంధించిన ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా సీఎం పర్యటన కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని స్టేట్ హెల్త్ డైరెక్టర్ క్రిస్టినా అక్కడి అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాల వద్ద జరిగే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలపై చర్చించారు. చివరగా సీఎం పాల్గొనే బహిరంగ సభ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. వేదిక పక్కన గ్రీన్ రూమ్, వేదికపై సీటింగ్ కెపాసిటి, వీఐపీల గ్యాలరీ తదితర వాటిపై చర్చించారు. అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎమ్ఐడిసిసిఈఈ దేవేందర్, ఎస్ఈ సురేందర్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రామ్‌కిషన్, ఆర్అండ్‌బిఎస్. ఈ, వనజారెడ్డి, ఈఈ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

**వీపనగండ్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు మేము రాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ వీపనగండ్ల మండల కేంద్రంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని దానికి అనుసంధానంగా 100 పడకల ఏరియా హాస్పిటల్ పెంచుతూ ఇక్కడ నర్సింగ్ కళాశాల ను ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉండేటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు విద్యాపరంగా వైద్యాన్ని నేర్చుకొని పేద ప్రజలకు సేవలు అందించే విధంగా ఉంటుందని వారు ఆయనతో తెలిపారు. అదేవిధంగా పానగల్, వీపనగండ్ల చిన్నంబావి పెబ్బేరు మండలాలకు సంబంధించినటువంటి విద్యార్థినిలు అనేకమంది ఉదయాన్నే లేచి వనపర్తి ,కర్నూలు ,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలలో లోని నర్సింగ్ కళాశాలలో విద్యను అభ్యసించే అవసరం ఏర్పడిందని వారు ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. మారుమూల ప్రాంతమైనటువంటి వీపనగండ్ల మండల కేంద్రంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే ఇక్కడవిద్యార్థినిలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ సేవలు పేద ప్రజలకుఅందించే అవకాశం ఉంటుందని ఆయనకు తెలిపారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు విద్యా వైద్యానికి ఎక్కువ నిధులు కేటాయించి ఈ ప్రాంతంలో అందరికీ వైద్యం విద్య అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఉండే 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా హాస్పిటల్‌గా తీర్చిదిద్దితే ఈ ప్రాంతంలోని ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ ,రవీందర్ రెడ్డి ,మునిగొండ గోపి, నారాయణరెడ్డి ,సుదర్శన్ రెడ్డి ,వెంకటేష్ ,సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ తోపాటు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపం

### మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన పిడిఎస్‌యూ నాయకులు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాలికల హైస్కూల్ ను పిడిఎస్‌యూ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విద్యా రంగాన్ని బలోపేతం చేస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య రంగాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. విద్యార్థులకు పురుగులఅన్నం పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు అన్నంలో పురుగులు ఉన్నాయని వంట నిర్వాహకులకు చెప్పగా పురుగులు ఏరేందుకు రావాలంటూ సమాధానం చెప్పున్నట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి చెప్పలేక గత్యంతరం లేని పరిస్థితిలో పురుగుల అన్నం తినవలసిన పరిస్థితి విద్యార్థులకు తప్పడం లేదన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాలికల హైస్కూల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుండా పెడుతున్నారన్నారు. వంట వర్కర్లను ప్రశ్నిస్తే వాళ్ల ఎదురు సమాధానం దాటవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితి ఇలా ఉండగా విద్యార్థులు తిన్న ప్లేట్లను శుభ్రం చేసుకునే పరిసరాలలో శుభ్రంగా లేకపోవడమే కాకుండా ఆ ప్రదేశంలో నీరు నిలిచి ఉంటున్న పట్టించుకునే వారు లేరన్నారు. దీని కారణంగా దుర్వాసనతో విద్యార్థులుసతమతమవుతున్నారన్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తే విద్యార్థుల పక్షాన ఉంటూ పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, నాయకులు పూజ, అపూర్వ, నవిత, శివరంజనితోపాటు తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి

**గద్వాల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని పి.జె.పి క్యాంప్ లో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గిరిజన సోదరులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం లో కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులను పొందడం జరిగింది. కె.టి దొడ్డి ఎస్టీ గురుకుల పాఠశాల, బాలికలు బంజార సంప్రదాయ వస్త్రాలను తొడిగించి సంప్రదాయ బద్దంగా నృత్యాలను ప్రదర్శించారు. వాటిని ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణ తిలకించారు. గద్వాల నియోజకవర్గం బంజార సోదరులకు ముందుగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజార సమాజపు ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ అని బంజారాలకు అహింస సిద్ధాంతన్ని నేర్పిన మహాత్ముడు ని కొనియాడారు. గతంలో గద్వాల ప్రాంతంలో తండాలను ఏ నాయకులు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే గిరిజనులను ఉపయోగించుకున్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు నుండితండాల అభివృద్ధి కొరకు గత ప్రభుత్వంలో తాండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలక ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను తండాలోని ప్రజలకు అందే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వంలో కూడా ముఖ్యమంత్రి సహకారంతో తాండాల అభివృద్ధి కొరకునా వంతు కృషి చేస్తానని తెలిపారు. మీ అందరి ఆశీస్సులతో నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన జరిగింది. కాబట్టి ప్రతి ఒక్క తాండ ప్రజలను ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాది ఎవరు కూడా అదేలా పడకండి ఎన్ని విధాలుగా అండగా ఉండి తండాల అభివృద్ధి నావంతు కృషి చేస్తానని. ప్రతి ఒక్కరు సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గదర్శకులు నడవాలి ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

**అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..** సేవాలాల్ మహారాజ్ మనిషిగా జన్మించి మహనీయుని పేద ప్రజల గిరిజన తండాల ప్రజల్లో దేవుడిగా నిలిచాడు. సమాజానికి దూరంగా ఉంటూ పరిశుభ్రతను స్వచ్ఛతను అలవాటు చేసిన మహాయోగి సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ప్రజల ముడ విశ్వాసలైన జంతు బలికి వతిరేకంగా బలంగా పోరాడరని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ ,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను, నాయకులు షుకుర్, కురుమన్న, నాగేంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ వీరేష్ నాయక్, నరేందర్ నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ నాయక్, అధికారులు ,గిరిజన తండాల నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ కమిషన్ అధికారులు

**జడ్చర్ల, భూత్పూర్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆహార భద్రతపై అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని, భోజన నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఫుడ్ కమిషన్ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, ఆనంద్ మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అమిస్తాపూర్‌లో మహాత్మా జ్యోతిబా పూలే బి.సి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. వంట గది, స్టోర్ రూం ను పరిశీలించారు. జడ్చర్ల మండలం లోని మాచారం గ్రామం లో రేషన్ షాపు ను, అంగన్ వాడి కేంద్రం ను సందర్శించారు. భూత్పూర్ మండలం తాటికొండ గ్రామం లో జడ్.పి. ఉన్నత పాఠశాలలో వంటగది, వంటకు నియోగించే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులైన ఉప్పు, పప్పు, నూనె, అల్లం, పసుపును పరిశీలించారు. నిత్యావసర సరుకులు నాణ్యమైనవి ఉండాలని వంట ఏజెన్సీ నిర్వహకులకు సూచించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఆహార నాణ్యత గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదాఅని విద్యార్థులను వారు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులు తినిరుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని హెచ్ఎంను ఆదేశించారు. నీళ్ల ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలన్నారు. విద్యార్థునిలలో హిమోగ్లోబిన్ స్థాయిలను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు విద్యార్థినిలకు నిర్దేశించిన స్థాయి కంటే తక్కువ ఉండడం తెలుసుకున్న సభ్యులు వారిఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. జడ్చర్ల మండలం మాచారం గ్రామంలో చౌక ధరల దుకాణాన్ని సందర్శించారు. అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు 36 మందికిప్రతి నెల చక్కెర సరఫరా చేయక పోవడం తెలుసుకుని, డీలర్ ను చక్కెరకు డి.డి.కటి ప్రతి నెలకార్డ్ ధారునికి సరఫరా చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారంగురించి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో గర్భిణీలకు ఆహారాన్ని ఇంటికి పంపించవద్దని, తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో నే గర్భిణీలు భోజనం చేసి వెళ్లేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్‌కు సూచించారు. కేంద్రంలో ఒకరిద్దరు పిల్లల బరువును పరిశీలించారు.. కేంద్రానికి పాలు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ గురించి తెలుసుకున్నారు. గుడ్లు తక్కువ సైజులో సరఫరా చేయడం గమనించి కాంట్రాక్టర్ కు బిల్లులు నిలిపి వేయాలని సూచించారు. సిడిపివోలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి కేంద్రాల పనితీరును, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరి వెంట డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా పి సరఫరాల అధికారి వెంకటేష్ మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం జిల్లా బి.సి. సంక్షేమ అధికారిణి ఇందిరా, తదితరులుఉన్నారు జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస రెడ్డి, సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఆనంద్ లకు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు జడ్చర్లలో స్వాగతం పలికారు. జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కమిషన్ చైర్మన్, సభ్యులను కలిశారు.

## బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలి

### - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇస్తున్న రాచాల

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన వనపర్తి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ను కలిసి ఆధారాలతో సహ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బీసీ కార్పొరేషన్లో జమ అయిన నిధులు రుణాలను తన స్వంతానికి వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకుఅన్యాయం చేశాడనిఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారని, ఈ కేసు పెండింగ్లో ఉండగా వనపర్తి జిల్లాకు అసిస్టెంట్ జిల్లా అధికారిగా బదిలీ చేయడమే కాకుండా ఇంచార్జి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ జిల్లా అధికారిగా నియమించడం జరిగిందన్నారు. డబ్బులు తీసుకుని ఆరుగురికి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు కల్పించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. హాస్టళ్లలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులను తన స్వంత అవసరాలకుఉపయోగించుకోవడమే గాక, ఒకరి బదులు మరొకరిని డ్యూటీ చేయిస్తున్నాడన్నారు. విద్యార్థుల మెస్ బిల్లులో ప్రతి విద్యార్థి నుంచి ప్రతినెల రూ.50 ఇవ్వాలని హాస్టల్ వార్డెన్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. కలెక్టర్ స్పందించి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలోబీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్ కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, దేవర శివ, చెలిమిల్ల రామన్ గౌడ్, కిరణ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీగోడను కూల్చడానికి వచ్చి.. వెనుదిరిగిన రెవెన్యూ అధికారులు

- నోటిసులు ఇవ్వకుండ కూల్చడం ఏమిటని అధికారులను ప్రశ్నించిన సింగిల్ విండో చైర్మన్





అంబట్ పల్లిలో ప్రహరీ గోడ విషయంలో ఉద్రిక్తత వాతావరణం

**లింగాల, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** ప్రహరీ గోడ నిర్మాణం కూల్చివేత విషయంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో అసైన్డ్ భూమి సర్వే నెంబర్ 732లో 5 ఎకరాల 29 గుంటల వీస్తీర్ణం భూమి కలదు. సింగిల్ విండో చైర్మన్ ఎదుట ఉన్న ఖాళీ స్థలం గత కొన్ని ఏళ్ళ క్రితం కొనుగోలు చేసి అందులో ప్రహరీ గోడ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. ప్రహరీ గోడనిర్మాణం అక్రమాలు జరిగినట్లు రెవిన్యూ శాఖకు ఫిర్యాదు అందడంతో మంగళవారం 18తారీఖున జిల్లా, మండల సర్వేయర్‌లు కలిసి అట్టి స్థలాన్ని సర్వే చేశారు. నిర్మాణం కొంత మేరకు అసైన్డ్ భూమిలో జరిగినట్లు గుర్తించి అక్కడ మార్కింగ్ వేశారు. ఇదిలా ఉండగా రెవిన్యూ అధికారులు గురువారం ప్రహరీ గోడ నిర్మాణాలను కూల్చివేయడానికి పోలీస్ బలగాలతో చేరుకోగా గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సర్వే జరిగినప్పుడు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని గురువారం ఆకస్మికంగా వచ్చి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడను కూల్చడం ఏమిటని సింగిల్ విండో చైర్మన్ ఆనంద్ రెడ్డి రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. తాను నిర్మించిన ప్రహరీ గోడ అసైన్డ్ భూమిలో ఉన్నట్లు తేలితే నేనే స్వచ్ఛందంగా తొలగిస్తానని ముందుగా తమకు నోటిసులు ఇవ్వకుండ ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదన్నారు. గోడ కూల్చివేసే విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయంపై తహసిల్దార్ వివరణ కోరగా అక్కడ జరిగిన సమాచారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలుపడంతో సమస్య తాత్కాలికంగాసద్దుమణిగింది. ఇట్టి సర్వేనెంబర్‌లో ఇప్పటికే కొంతమంది అక్రమంగాడబ్బాలునిర్మాణాలు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ప్రైవేట్‌వ్యక్తులు కూడా ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు.

## 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన మంత్రి



108 అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 108 అంబులెన్స్ ను ఎక్సైజ్, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరి అయినటువంటి డ్రైనేజీ సిసిరోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూర్బా పాఠశాల మెయింటెనెన్స్ కోసం భూమి పూజ చేశారు. గురువారం నాడు వీపనగండ్ల మండలంలో రాష్ట్ర తెలంగాణ శాఖ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వివిధ కార్యక్రమాలకు భూమి పూజ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా వివిధ కార్యక్ర మాల ద్వారాఅందుబాటులో ప్రజలకుఉంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా వివిధ నిధుల ద్వారా వీపనగండ్ల మండల కేంద్రానికి 40 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని వాటిలో 25 లక్షల నిధులు సీసీ డ్రైనేజ్ కోసం గ్రామంలో మంజూరు చేయడం జరిగిందని వాటితో పాటు కస్తూర్బా పాఠశాలకు మెయింటైన్ కోసం 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఇంకా అవసరం ఉంటే మిగతా ఎంత వరకు అవసరం ఉన్న మేరకు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు 108 అధికారులు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రవి కుమార్ వనపర్తి జిల్లా 108 అధికారి రత్నం తోపాటు వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక వంశీ కృష్ణ, రాజశేఖర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీపనగండ్ల మండలఅధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ ,వీపనగండ్ల మండల రైతు సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి ,రవీందర్ రెడ్డి, గోపి, విష్ణు, వంగల వెంకటరెడ్డి ,వెంకటేష్ ,సుదర్శన్ రెడ్డి తో పాటు వివిధ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలు



జాతీయ స్థాయి కుస్తీ పోటీలు

**అయిజ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం జాతీయ స్థాయి కుస్తీ పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఇందులో భాగంగా కర్ణాటక, మహారాష్ట్ర ,ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల నుండి 25 మంది కుస్తీ పైల్వాన్లు పాల్గొన్నారు. ఈ క్రీడాలను తిలకించేందుకు మండల పరిసర ప్రాంత ప్రజలతో పాటు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారు మొదటి విన్నర్ రామచంద్ర విజయపురం జిల్లా కర్ణాటక రాష్ట్రం, రెండవ విన్నర్ పీయూష్ సింగ్ రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం, మూడో విన్నర్ కామన్న విజయపురం జిల్లా కర్ణాటక రాష్ట్రం, నాలుగో విన్నర్ విజయకుమార్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం, వీరికి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక రాజకీయ నాయకులు, దాతలు ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

## విద్యార్థులకు ఆహార భద్రతేదీ..?



యాజమాన్యంపై సీరియస్ అవుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీనిసందర్శించారు. యూనివర్సిటీ యాజమాన్యానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏమైనా జరగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ఫైర్ అయ్యారు. ఫుడ్ పాయిజన్ సంబంధించిన వివరాల గురించి ఆరా తీశారు. ఫుడ్ పాయిజన్ అయినవిద్యార్థులకుమెరుగైన వైద్యం అందించాలని యూనివర్సిటీయాజమాన్యానికి సూచించారు. యాజమాన్యం నిర్లక్ష్యానికి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

**గుట్టుగా చికిత్స:** పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అస్వస్థత గురైన విషయాన్ని బయటకు రాకుండా ప్రయత్నించారు. యూనివర్సిటీలోనే గుట్టుగా ప్రైవేటు వైద్యం అందించారు. సమాచారం బయటకు వెళ్లకుడా యూనివర్సిటీ యాజమాన్యం చర్యలు తీసుకున్నా విషయం బయటకు రావడంతో తడబడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ఊరుకోం అంటూఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆసుపత్రికి విద్యార్థులను తరలించి సరైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశిండంతో హుటాహుటిన అస్వస్థకు గురైన విద్యార్థులను దవాఖానకు తరలించారు.

**విద్యార్థులకు మెరుగైప వైద్యం అందించాలి : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**
ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలోవిద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటనపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్పందించారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. యూనివర్సిటీలోనే ఆహారం కల్తీ జరగడం విద్యార్థులు అస్వస్థకు గురికావడం బాధాకరమన్నారు. యాజమాన్యం మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

## నేర రహిత సమాజమే అంతిమ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణానుఅరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనాఅక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠినచర్యలుతీసుకుంటామని ఎస్పీ తెలియజే సారు. ఈ నేర సమీక్షా సమావేశంలోవనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వ రావు, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ ,స్పెషల్ బ్రాంచ్‌ఇన్స్పెక్టర్, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా వసతులు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కొలువైన మారెమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ పివిరమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు బుద్ధారం సుధాకర్‌రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, లింగంనాయక్, టంకర కృష్ణయ్య, విజయ్‌నాయక్, విద్యుత్ అధికారులు, ఎంపిడిఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## మీతోపాటు నేనూ ధర్నా చేస్తా..

(మొదటి పేజీ తరువాయి)

తాము అడిగిన ప్రకారంగా పరిహారం మొత్తాలను పెంచి ఇవ్వడానికి అద నంగా రూ.170 కోట్లు అవసరమోతాయని అంచనా వేసారని తెలిపారు. ప్రాజెక్టు పనులను చేసే ఇన్ఫ్రా కంపెనీ లకు నష్టం వస్తుందంటే వారి అంచనాలను పెంచుతున్న పుడు, రైతులకు నష్టం జరుగుతుందంటే పరిహారాన్ని మాత్రంఎందుకు పెంచరని పేర్కొన్నారు. పరిహారం పెంపు విషయంలో తేడా వస్తే సొంత పార్టీతోనైనా కొట్లాడు తానని, తనకు పార్టీ కంటే, తన ఎమ్మెల్యే పదవి కంటే కూడా ఉదండాపూర్ గ్రామస్తులకు న్యాయం జరగడమేముఖ్యమని స్పష్టీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహనరావు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా సమ్మిళిత సమన్వయకర్త

**ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భవిత విద్యా కేంద్రాన్ని జిల్లా సమ్మిళిత విద్యా సమన్వయకర్త యుగంధర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేయాలని, ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ క్యాంపు, హాజరైన విద్యార్థుల వివరాలు భవిత పిల్లల ఎన్రోల్మెంట్ పెంచాలని చెప్పారు. ఇంటి వద్ద తల్లి దండ్రులు విద్యాకార్యక్రమాన్నికొనసాగించే విధంగా తల్లిదండ్రులకు సూచించాలని చెప్పారు. ప్రతి భవిత కేంద్రంలో పిల్లల యొక్క ప్రొఫైల్‌ఐఈపి, లను అప్డేట్ చేసుకోవాలని చెప్పారు. భవిత కేంద్రానికి హాజరయ్యే పిల్లలకు రవాణా ఖర్చులతో పాటుఉచితంగా ఉపకరణాలుమొదలైన సౌకర్యాలను కల్పించడంజరిగిందన్నారు. మండల వనరులకేంద్రంలో విద్యా విభాగానికి సంబంధించిన ప్రశస్త్రస్తీని, అపార్ ఐడి వివరాలు మొదలైన ఆన్లైన్ యాక్టివిటీస్ యొక్కప్రోగ్రెస్ అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ పి మల్లీశ్వరి, సి ఆర్ పి వెంకటేష్, ఎంఐఎస్ ఆపరేటర్స్ పవన్, తిరుపతి, కేర్ యువర్ పాల్గొన్నారు.

## వినతి పత్రం అందజేత

**కల్వకుర్తి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** చారకొండ మండలం గోకారం, చంద్రాయన్‌పల్లి, జేపల్లి గ్రామ రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు గురువారం హైదరాబాద్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారులు 279 మంది ఎంపికయ్యారని, ఎన్నికల కోడ్ కారణంగా ఖాతాలోనగదు జమైనప్పటికీ, యూనిట్ల పంపిణీ ఆగిపోయిందన్నారు. ప్రభుత్వం సత్వరమే లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ చేయాలనిఎమ్మెల్యేను కోరినట్లు పేర్కొ న్నారు. ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి దళిత బంధు నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ సభ్యులు వంకేశ్వరం రమేష్, మల్లేష్, వెంకటేష్, ఓంకార్, మధు, అశోక్, శేఖర్, శారద, అనిత, దాసు పాల్గొన్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి

**పెబ్బేర్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రంగాపురం గ్రామానికి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ భర్త బాల వెంకటయ్య వయసు 50 బుధవారం రోజున పుల్గరజెర్ల గ్రామంలో వారి బంధువులు శివ మాల వేయడంతో ఇరుముడి కార్యక్రమానికి వెళ్లి గురువారం రోజు ఏడు గంటల సమయంలో రంగాపురం గ్రామంలో బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఎర్రవల్లి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం టిజి08 6813 అతివేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.